ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 14.10.2026 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దివ్యాంగుల పెన్షన్ అర్హతలను సడలించడంతో పాటు.. ఆ పెన్షన్ మొత్తాన్ని 25 శాతం పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలియజేశారు.
2. నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
3. అధికార ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
4. ఐదు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈరోజు హైదరాబాద్ లో జరిగే 4వ మ్యాచ్ లో భారత్, వెస్టిండీస్‌తో తలపడుతుంది.

----------------------------------

**కిషన్ రెడ్డి**

దివ్యాంగుల పెన్షన్ అర్హతను కేంద్ర ప్రభుత్వం సడలించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 80 శాతం వైకల్యం ఉన్నవారికే పెన్షన్ ఇచ్చేవారని, ఇకపై 40 శాతం వైకల్యం ఉన్నవారికి కూడా ఇస్తారని చెప్పారు. పెన్షన్ మొత్తాన్ని 25 శాతం పెంచామన్నారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పెన్షన్ కోసం 18 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిన నిబంధనను తొలగించామని, పుట్టినప్పటి నుంచే దివ్యాంగ చిన్నారులకు సహాయం అందుతుందని తెలిపారు. దీంతో దివ్యాంగ లబ్ధిదారుల సంఖ్య 8.33 లక్షల నుంచి 27.48 లక్షలకు పెరుగుతుందన్నారు.

డెస్క్

-------------------------------

**భట్టి**

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో 53 కోట్ల 78 లక్షల రూపాయలతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు శంకుస్థాపన చేశారు. అమ్రాబాద్, అచ్చంపేట ప్రాంతాల్లోని గిరిజన, ఏజెన్సీ గ్రామాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడం దీని లక్ష్యం. ఆర్ అండ్ బీ రోడ్డు పనులకు, రాయలగండిలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోపురం పనులకు కూడా శంకుస్థాపన చేశారు. మన్ననూర్‌లో బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సభలో మాట్లాడుతూ, నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు.

**పీటీసీ - నాగర్ కర్నూల్**

-------------------------------

**పొంగులేటి**

అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఈ రోజు మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయల సాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు లక్షల ఇరవై వేల ఇళ్లు పూర్తయ్యాయన్నారు. టవర్స్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తామని, వచ్చే బతుకమ్మ నాటికి తొలి విడత ఇళ్లు పూర్తి చేయాలన్నది లక్ష్యమని చెప్పారు.

**పీటీసీ - మేడ్చల్**

------------------------------------

**సీతక్క**

అధికారులు మెరుగైన పనితీరుతో శాఖకు మంచి పేరు తీసుకురావాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆకాంక్షించారు. జిల్లా సీఈవోలు, డిప్యూటీ సీఈవోల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఈరోజు ప్రజాభవన్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసింది. ప్రతినిధులు మంత్రిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో, సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

**డెస్క్**

-----------------------------------

**తుమ్మల**

వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రేపు వనపర్తి జిల్లాలో పర్యటిస్తారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. రేవల్లి మండలం కొంకలపల్లి, ఏదుల మండల కేంద్రంలో గోదాముల నిర్మాణానికి, వనపర్తి పీజీ కాలేజీలో 15 కోట్ల రూపాయలతో బాలుర, బాలికల వసతిగృహాల నిర్మాణానికి, పెబ్బేరు మండలం అయ్యవారిపల్లిలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తారు.

**పీటీసీ - వనపర్తి**

--------------------------------

**టీపీసీసీ బతుకమ్మ**

మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రజాపాలన సాగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఈరోజు జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఆయన సతీమణితో కలిసి పాల్గొన్నారు. బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి, ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు.

**డెస్క్**

-----------------------------------

**హైడ్రా**

కాప్రా చెరువు పునరుద్ధరణ పనులు హైడ్రా ఆధ్వర్యంలో వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే సుమారు 60 శాతం పనులు పూర్తయ్యాయి. హైడ్రా రెండో దశలో అభివృద్ధి చేస్తున్న 14 చెరువుల్లో ఇదొకటి. దీని కోసం దాదాపు 35 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కాప్రా చెరువు కేంద్ర ప్రభుత్వం గుర్తించిన చిత్తడి నేలల్లో ఒకటి.

**డెస్క్**

------------------------------

**జూపల్లి**

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి ఆయకట్టుకు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన రెండు బాహుబలి మోటార్లను ప్రారంభించి మంత్రి మాట్లాడుతూ...

**బైట్ - జూపల్లి**

**పీటీసీ - నాగర్ కర్నూల్**

----------------------------------

**ఎస్ఎస్ఎస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లిలో బాబు జగ్జీవన్ రామ్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ.....

**బైట్లు జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ మాధవి**

అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్వేత మాట్లాడుతూ.....

**బైట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్వేతా**

**పీటీసీ - సిరిసిల్ల**

------------------------------

**సత్తా**

ఢిల్లీలో జరిగిన 12వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డ్స్–మానక్ ప్రదర్శనలో తెలంగాణ విద్యార్థులు సత్తా చాటారు. జాతీయ గుర్తింపు పొందిన 62 ప్రాజెక్టుల్లో ఐదు తెలంగాణ నుంచి ఎంపికయ్యాయి. కర్ణాటక తొమ్మిది, మహారాష్ట్ర ఏడు అవార్డులు గెలవగా, ఐదు అవార్డులతో తెలంగాణ దేశంలో మూడో స్థానంలో నిలిచింది. విజేతలను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సత్కరించారు.

**డెస్క్**

----------------------------

**వాతావరణం**

ఈరోజు రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంటుందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

**పీఎస్**

----------------------------

**క్రికెట్**

ఐదు మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈరోజు హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో జరిగే 4వ మ్యాచ్ లో బారత్, వెస్టిండీస్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి *7* గంటలకు ప్రారంబమవుతుంది. ఈ సిరీస్ లో ప్రస్తుతం భారత్ 2-1 తేడాతో ఆధిక్యంలో కొనసాగుతోంది.

**డెస్క్**

----------------------------

**బతుకమ్మ**

హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క, మహిళా

ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. సిబ్బందితో కలిసి బతుకమ్మ పాటలు పాడి, పూల పండుగలో మహిళా ఉద్యోగులతో ఆత్మీయంగా మమేకమయ్యారు.

**డెస్క్**

--------------------------------

**పొడిగింపు**

విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థుల దరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పొడిగించారు. మహాత్మా జ్యోతిబా ఫూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఈ గడువును అక్టోబర్ 15 నుంచి 31 వరకు పొడిగించినట్లు బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలామాయాదేవి తెలిపారు.

**డెస్క్**

---------------------------------

**ఉపాధి శిక్షణ**

వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. యాదగిరిగుట్టలోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.

**పీటీసీ - యాదాద్రి**

----------------------------------

**భద్రాద్రి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యంతో ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో రెండో విడత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఈరోజు ఈ శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికలను పీవో విడుదల చేశారు.

**పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం**

--------------------------------

**ఆసిఫాబాద్**

ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండలంలోని మీ-సేవ కేంద్రాలను జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజ్, జిల్లా మీ-సేవ మేనేజర్ గోపతి ప్రశాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా మీ-సేవ కేంద్రాల్లో ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలు, దరఖాస్తుల స్వీకరణ, సేవల పరిష్కార ప్రక్రియ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులు పరిశీలించారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

-------------------------------

**మంత్రి వాకిటి శ్రీహరి**

తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగల సాయన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నవాబుపేట లో ఈరోజు పండుగల సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు.

**పీటీసీ – మహబూబ్ నగర్**

----------------------------------

**సిరిసిల్ల**

పోలీసులు, సిబ్బంది, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి తే అధికారులను ఆదేశించారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-------------------------------

**భద్రాద్రి కలెక్టర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 15, 16 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

**పీటీసీ - కలెక్టర్**

-----------------------------------

**మహబూబ్‌నగర్**

కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతికుమార్ విమర్శించారు. దేశంలో బీజేపీకి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతుందన్నారు.

**పీటీసీ - మహబూబ్‌నగర్**

--------------------------------